بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 13.12.2024 (Telugu)**

# సరియ్యా కురతా నేపథ్యంలో
# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 13.12. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ.
بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ. اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. الرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ. اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలో భాగంగా నేడు నేను ఒక సరియ్యా (యుద్ధం) గురించి ప్రస్తావింతును. ఇది కురతా యుద్ధం అనబడుతుంది. ఈ యుద్ధం 10 ముహర్రం హిజ్రీ ఆరవ సం॥లో సంభవించెను. ముహమ్మద్ బిన్ మస్లమ (రజి)ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముప్ఫై మంది సవారులతో కురతా వైపు పంపిరి. ఈ యుద్ధం కొరకు వారు (రజి) 19 రాత్రులు మదీనా నుండి బయట గడిపిరి. 29 ముహర్రం హిజ్రీ ఆరవ తేదీన మదీనాకు తిరిగి చేరుకొనిరి. వివిధ పుస్తకాలు, చరిత్ర కథనాల ఆధారంగా దీని వివరాలను హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు వ్రాశారు. ఆరవ హిజ్రీ సం॥ ప్రారంభం కాగానే చంద్ర కాలమాన ప్రకారం మొదటి నెల ముహర్రం ఆరంభ తేదీలలోనే నజద్ వైపు నుండి ప్రమాదాల వార్తలు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అందినవి. ఈ ప్రమాదం కురతా తెగ నుండి ఏర్పడెను. ఇది బనీ బకర్ తెగలోని ఒక శాఖ. వీరు నజద్ ప్రాంతంలో జరియ్యా వద్ద నివాసముండేవారు. మదీనా నుండి సుమారు ఏడు రోజుల ప్రయాణ దూరంలో ఇది ఉండెను.

ఇది శత్రు జాతి అని రుజువైనదని హుజూరె అన్వర్ ఇచట స్పష్టం చేసిరి. వీరు మదీనాపై దాడి చేటయుకు ప్రణాళిక రచిస్తుండిరి. దీనిని నివారించుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బృందంను పంపిరి. అచట కూడ చాలా కరుణతో వ్యవహరిస్తు స్త్రీలను, పిల్లలకు ఎలాంటి నష్టం కలిగించలేదు.

ఈ సందర్భంగా సుమామా బిన్ ఉసాల్ బంధించబడి, ఇస్లాం స్వీకరించిన ప్రస్తావన కూడ లభిస్తుంది. దీని వివరాలు సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో ఇట్లు వ్రాయబడెను. ఈ యుద్ధం అనగా కురతా యుద్ధం ముగించుకొని తిరిగి వస్తుండగా సుమామా బిన్ ఉసాల్ బంధించబడిన సంఘటన జరిగినది. ఒకసారి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక దూత ఈ ప్రాంతంనకు వెల్లగా అతడు యుద్ధ సూత్రాలన్నిటిని విస్మరించి అతణ్ణి హత్య చేయుటకు కుట్ర పన్నెను. ఇంతటితో ఆగక అతడొకసారి స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయుటకు కూడ

సంకల్పించెను. ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి) బృందం సుమామాను బంధించి తీసుకొని వచ్చినప్పుడు ఇతని గురించి వారికి తెలియలేదు. అనుమానాస్పద వ్యక్తిగా మాత్రమే వారు ఇతణ్ణి బంధించిరి. సుమామా కూడ ఎంతో తెలివితేటలతో వారికి వాస్తవం తెలియనివ్వలేదు. ఎందుకనగా తాను ఇస్లాంకు వ్యతిరేకంగా తీవ్రమైన నేరాలకు పాల్పడిన విషయం అతనికి తెలిసి ఉండెను. అందుకే స్వాభిమానం గల ఈ ముస్లిం సైనికులకు నా గురించి తెలిసినచో బహుశా వీరు నాతో కఠినంగా వ్యవహరిస్తారని లేదా నన్ను హత్య చేస్తారని అతడు భావించెను. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాతో మంచిగా వ్యవహరిస్తారని అతడు ఆశిస్తుండెను. కనుక మదీనాకు తిరిగి చేరుకునేంత వరకు ముహమ్మద్ బిన్ మస్లమ (రజి) పరిచయం రహస్యంగానే ఉండి పోయింది.

మదీనా చేరుకొని సుమామా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో ప్రవేశపెట్టబడెను. అతణ్ణి చూడగానే వారు సల్లల్లాహు అలైహి వసల్లం గుర్తుపట్టిరి. ఇతడు ఎవరో మీకు తెలుసా? అని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ బిన్ మస్లమ (రజి), వారి సహచరులను ప్రశ్నించిరి. తెలియదని వారు బదులిచ్చిరి. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం వాస్తవం తెలిపిరి. సుమామాతో మంచిగా వ్యవహరించాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అలవాటు ప్రకారం ఆదేశించిరి. అనంతరం ఇంట్లోకి వెళ్లి భుజించుటకు ఏమైనా సిద్ధంగా ఉన్నచో సుమామాకు పంపండని ఆదేశించిరి. ఇలాగే వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులనిట్లు ఆదేశించిరి. సుమామాను వేరే గృహంలో బంధించే బదులు మస్జిద్ నబ్వీలోని ఒక దూలానికి కట్టి వేయండి. తద్వారా వారి సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలు, ముస్లింల నమాజులను సుమామా కండ్లారా చూడాలని, అతను ఈ ఆధ్యాత్మిక దృశ్యాలతో ప్రభావితమై ఇస్లాం వైపు ఆకర్షణ పొందాలని వారు సల్లల్లాహు అలైహి వసల్లం భావించిరి.

ఆయా రోజులలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి రోజు ఉదయం పూట సుమామా వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఇట్లనేవారు. సుమామా! ఇప్పుడు నీ ఉద్ధేశం ఏమిటి? చెప్పు. సుమామా ఇట్లు బదులిచ్చేవాడు. ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) మీరు నన్ను హత్య చేసినచో దాని హక్కు మీకున్నది. ఎందుకనగా నాపై హత్యారోపణ గలదు. కాని మీరు ఉపకారం చేసి నన్ను క్షమించినచో కృతజ్ఞులలో మీరు నన్ను పొందెదరు. మీరు నష్టపరిహారం తీసుకోదలచినచో నేను నష్ట పరిహారం చెల్లించుటకు సిద్ధంగా ఉన్నాను. మూడు రోజుల వరకు ఇలాగే ప్రశ్నోత్తరాలు జరిగెను. తుదకు మూడవ రోజు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా అనుచరులను ఇట్లు ఆదేశించిరి. సుమామా తాళ్లను విప్పి అతణ్ణి విడిచి పెట్టండి. అనుచరులు వెంటనే అతణ్ణి విడిచి పెట్టిరి. అప్పుడు సుమామా త్వర త్వరగా మస్జిద్ నుండి బయటికి వెళ్ళిపోయెను. అతడు తన మాతృ ప్రదేశానికి వెళ్ళిపోతాడని బహుశా అనుచరులు భావించిరి. కాని సుమామా మనసు అంకితమైనదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గ్రహించిరి. ఇప్పుడు అతనిపై మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి ప్రభావితమయ్యెను.

ఫలితం కూడ అలాగే వచ్చెను. అతడు సమీపంలోని ఒక తోటలోకి వెళ్ళి అక్కడ స్నానమాచరించి, శుభ్రమై తిరిగి వచ్చెను. తిరిగి రాగానే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హస్తంన ఇస్లాం

స్వీకరించెను. అనంతరం అతడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఒకప్పుడు ప్రపంచంలో మీ ఉనికి, మీ ధర్మంతో, మీ నగరంతో నాకు అత్యధిక శత్రుత్వం ఉండేది. కాని ఇప్పుడు మీ ఉనికి, మీ ధర్మంతో, మీ నగరంతో నాకు అత్యధిక ప్రేమ ఏర్పడినది.

ముస్లిం అయినందుకు సుమామా (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనెను. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మీ మనుషులు నన్ను బంధించినప్పుడు నేను ఖానా కాబాలో ఉమ్రా చేయుటకు వెళ్తుంటిని. ఇప్పుడు మీ ఆదేశమేమిటి? వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు అనుమితించి ప్రార్థన చేసిరి. కావున సుమామా మక్కా వైపు బయలు దేరెను. అక్కడికి చేరుకొని విశ్వాస ఉత్సాహంలో సుమామా ఖురైష్‌లకు ప్రచారం చేయడం మొదలు పెట్టెను. ఈ దృశ్యం ను చూడగానే ఖురైష్ కండ్లలో రక్తం వచ్చెను. సుమామను పట్టుకొని హత్య చేయుటకు వారు సంకల్పించిరి. కాని అతడు యామామ నాయకుడని, యామామతో మక్కా వారికి గట్టి వ్యాపార సంబంధాలున్నాయని భావించి సుమామాను దూషించి సరిపెట్టుకొనిరి. కాని సుమామా స్వభావంలో చాలా ఉద్రేకముండెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులను ఖురైష్ ఏ విధంగా హింసించిరో కండ్లకు కట్టినట్లే అతనికి గుర్తు వస్తుండెను. మక్కా నుండి బయలు దేరుతు అతడు ఖురైష్‌తో ఇట్లనెను. అల్లాహ్ ప్రమాణంగా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి ఇవ్వనంత వరకు భవిష్యత్తులో యామామా ప్రాంతం నుండి మీకు ఒక్క గింజ ధాన్యం కూడ లభించదు.

తమ మాతృ దేశంనకు చేరుకున్న తర్వాత సుమామా నిజంగానే మక్కాకు వెళ్లే యమామా బృందాల రాకపోకలను నిలిపి వేసెను. మక్కా ధాన్యంలోని అధిక భాగం యమామా నుండి వస్తుండెను. అందుకే ఈ వ్యాపారం నిలిచిపోవడంతో మక్కా ఖురైష్‌లకు తీవ్ర ఇబ్బంది ఏర్పడెను. ఇంకా ఎక్కువ కాలం గడవక ముందే వారు భయాందోళనకు గురై మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇట్లు ఉత్తరం వ్రాసిరి. మీరు ఎల్లప్పుడు బంధుత్వంను కొనసాగిస్తారు, మేము మీ సోదరులమే, మేము ఈ ఆపదలో చిక్కుకున్నాము. అప్పుడు మక్కా ఖురైష్‌లు ఎంత భయపడ్డారనగా వారు ఈ కేవలం ఉత్తరం వ్రాసి ఆగక తమ నాయకుడు అబూసుఫ్యాన్ బిన్ హరబ్‌ను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపించారు. అతడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని రోధిస్తు మాట్లాడి తమ ఆపదను వ్యక్తు పరుస్తు కరుణించాలని వేడుకొనెను. అప్పుడు మక్కాకు ధాన్యం సరఫరా చేయు బృందాలను ఆపకండని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సుమామా బిన్ ఉసాల్‌కు ఆదేశం పంపిరి. ఈ విధంగా ఈ వ్యాపార రాకపోకలు మరల ప్రారంభమైనందున మక్కా వారికి ఈ ఆపద నుండి మోక్షం లభించెను.

హుజూరె అన్వర్ గౌ॥ అబ్దుల్లతీఫ్ గారు ఆఫ్ యు.కె. ప్రత్యక్ష అంత్యక్రియ ప్రార్థనతో పాటు మరో ఐదుగురు మృతుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. వీరిలో ఇద్దరు వినమ్రులైన అమరులు కూడ ఉన్నారు. ఒకరు గౌ॥ తయ్యిబ్ అహ్మద్ షహీద్ తండ్రి గౌ॥ మన్జూర్ అహ్మద్ గారు ఆఫ్ రాజన్‌పూర్ ప్రస్తుత నివాసం రావల్పిండి. వీరిని అహ్మదియ్యత్ శత్రువుడుకొడు

దిసంబర్ 5వ తేదీన గొడ్డలితో దాడి చేసి షహీద్ చేసెను. రెండవ అమరులు మన చిరంజీవి మహంద్ ముఅయ్యిద్ అబూ అవాద్ ఆఫ్ గాజా పాలస్తీనా. ఒక డ్రోన్ దాడిలో 20 సం॥ల వయసులో వీరు అమరులైనారు. ఇదే విధంగా గౌ॥ డాక్టర్ మస్ఊద్ అహ్మద్ మలిక్ గారు మాజీ నాయిబ్ అమీర్ అమెరికా, గౌ॥ షబీర్ అహ్మద్ లోధి గారు తండ్రి మియాఁ ముహమ్మద్ షఫీ గారు మరియు మౌల్వీ ముహమ్మద్ అయ్యూబ్ బట్ దర్వేష్ ఖాదియాన్ గారి సద్గుణాలను ప్రస్తావించారు.

మౌల్వీ అయ్యూబ్ బట్ దర్వేష్ గారి సద్గుణాలను ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. వీరి తల్లి గౌ॥ కరీం బీబీ గారి ద్వారా వీరి కుటుంబం అహ్మదియ్యత్‌లో ప్రవేశించెను. మృతుని వ్యాసం ప్రకారం వారు యవ్వనంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అశ్వంపై సవారీ చేస్తూ స్వప్నంలో చూసిరి. వీరికి ధార్మిక సేవ చేయు అనుగ్రహం లభించునని ఈ స్వప్నంనకు భావం వారి తల్లి వారికి తెలిపిరి. 1939వ సం॥లో మౌల్వీగారు తమ జీవితం అంకితం చేసిరి. నిర్వహకులు వారిని ఈరాన్ వెళ్ళాలని ఆదేశించిరి. అక్కడ వారు 5 సం॥ల వరకు ధార్మిక సేవ చేయు అనుగ్రహం పొందిన తర్వాత అఫ్ఘానిస్తాన్‌లోని కాబుల్ వేళ్ళాలనే ఆదేశమందెను. కాబుల్ వెళ్ళుటకు వారు కోయిటాలో ఉండగా మిమ్ములను ఖాదియాన్ రమ్మారని అహ్మదియ్య జమాఅత్ కోయిటా అమీర్ గారు తెలిపిరి. దేశ విభజన సమయమది. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ప్రస్థానం (వలస) చేసి లాహొూర్‌లో నివాసముంటుండిరి. మౌల్వీ గారు లాహొూర్ చేరుకున్నప్పుడు ఖాదియాన్ వెళ్ళుటకు ఇదే చివరి ట్రక్కు, దీని తర్వాత మరో ట్రక్కు వెళ్లే అవకాశం లేనందున మీరు ఖాదియాన్‌కు వెళ్లండని వారికి తెలుపబడెను. ఖాదియాన్‌కు చేరుకున్న తర్వాత వారికి వివిధ ప్రాంతాలలో రక్షణ డ్యూటీలు ఇచ్చే అవకాశం లభించెను. అనంతరం హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఆదేశం మేరకు వారిని భారత దేశంలో ప్రచార ముఅల్లిమ్‌గా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఝూన్సీకి పంపబడెను. అక్కడ వారు ఎంతో చక్కగా ప్రచారం చేశారు.

భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో వారికి సేవ చేయు అనుగ్రహం లభించెను. మైదానంలో సేవ చేస్తుండగానే వారు హొూమియోపేథి డిగ్రీ కూడ పొందారు. వీరి ద్వారా సత్యస్వభావికులైన చాలా మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించు అనుగ్రహం పొందారు. వారి కుమారుడు డాక్టర్ మహ్మూద్ అహ్మద్ బట్ గారు మరియు కోడలు డాక్టర్ మన్జూ బట్ గారు జీవిత సమర్పితులు. వీరు సుదీర్ఘ కాలం వరకు ఘూనాలో సేవలందించారు. ప్రస్తుతం నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో సేవలందిస్తున్నారు. ఇదే విధంగా డాక్టర్ అయిన వారి రెండవ కుమారుడు కూడ అమెరికాలో ఉన్నారు. అల్లాహ్ తఆలా మృతుని స్థాయి అంతస్తులను పెంచుగాక! వారి కుమారులు, సంతానం కూడ వారి సత్కార్యాలను కొనసాగించుటకు అనుగ్రహం పొందుతురు గాక! (ఆమీన్)

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔